ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో. వ్యంగ్య చిత్రాలతో. తాజా సినీవార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఉదయం
విజయవాడ
మంగళవారం
12-3-74
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 60
సంచిక : 333
పుటలు : 4
వెల : 18 పైసలు

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

నరములు బలహీనతకు ప్రత్యేక గుప్త వ్యాధులకు చికిత్స చేయబడును. పెండ్లి కుందు— పెండ్లి తర్వాత సంప్రదించండి డా. రాయ్ గుప్త రోగముల నివారణ నిపుణులు, గాంధీనగరం విజయవాడ—3 ఫోన్ : 74658
సంప్రదించు వేళలు : ఉ. 8 నుంచి రాత్రి 9.30 వరకు
(ఆదివారముకూడా అనుమతి పనిచేయును)

మొరార్జీ నిరవధిక నిరాహారదీక్ష

అహ్మదాబాద్, మార్చి 11 : గుజరాత్ శాసనసభను రద్దు చేయాలన్న కోర్కెకు మద్దతుగా మంత్రి రమణ్‌భాయ్ నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్ నేడు సాయంత్రం యిక్కడ "నిరవధిక నిరాహారదీక్ష" ప్రారంభించారు.

మహాత్మాగాంధి స్థాపించిన గుజరాత్ విద్యాపీఠ్ వద్ద ఆయన నిరాహార దీక్ష ప్రారంభించారు. శ్రీ దేశాయ్ ఆ విద్యాపీఠ్‌కు అధ్యక్షుడు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఆయన ఒక టెలిగ్రామ్ పంపుతూ, గుజరాత్ అస్థిరపూర్వక స్థితిలో ఉన్నదని, శాసనసభను వెంటనే రద్దు చేయాలన్న ప్రజల వ్యాయమయిన ఏకగ్రీవమయిన కోర్కెను కేంద్రం అంగీకరించనందున, హింసకు పాల్పడకుండా మరిన్ని బలవంతాలు ప్రాణాల బలికాకుండా ప్రజల నిరోధిత పోరాటం బలపడేందుకు నిరవధిక నిరాహార దీక్ష జరపడం కన్నా తమకు గత్యంతరము లేదని తెలియజేశారు.

రాజకీయమైన లేదా వ్యక్తిగతమైన ఆశతో తానీదీక్షను పూనడంలేదని శ్రీ దేశాయ్ విలేకరులకు చెప్పారు. అందోళనను కొనసాగిస్తూనే హింసా చర్యలకు స్వస్తి చెప్పాలని ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ ప్రజా పోరాటానికి రాజకీయమైన రంగు వేయవలదని ప్రతిపక్షాలను కోరారు.

అహ్మదాబాద్‌కు శ్రీ యాదవ్ రాక

అహ్మదాబాద్, మార్చి 11: గుజరాత్‌లోని పరిస్థితి మందింపు చేయడానికి ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడు ఉదయం బొంబాయినుంచి విమానంలో యిక్కడకు వచ్చారు.

శ్రీ యాదవ్ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని పరిస్థితి గురించి పార్టీ కార్యకర్తలతో తాను చర్చించగలనన్నారు. రాష్ట్రంలో పార్టీని పునర్వ్యవస్థీకరించే సంగతి గురించి కూడా తాము మాట్లాడగలమని ఆయన అన్నారు.

విమానాశ్రయంలో శ్రీ యాదవ్ కారును అటకాయించడానికి ప్రయత్నించిన ఆర్యురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

నవనిర్మాణ సమితికి చెందిన 50 మంది విద్యార్థులు నల్ల బెందాలు ప్రదర్శన జరిపి

(మిగతా 2 వ కాలంలో)

గుజరాత్ పరిస్థితిపై లోక్‌సభలో ఆగ్రహావేశాలు

న్యూఢిల్లీ, మార్చి 11 : గుజరాతులో రాష్ట్రపతిపాలన విధింపుపై దేశవ్యవహారాల శాఖ సహాయమంత్రి శ్రీ రామ్‌జీవన్ మిశ్రా నేడు లోక్‌సభలో చర్చను ప్రారంభించబోయినప్పుడు ప్రతిపక్ష సభ్యులు ఆయనను అవహేళన చేశారు. కేకలు వేశారు. చప్పట్లు కొట్టారు. శ్రీ మిశ్రా ప్రసంగం చాలవరకు వినపడకుండా చేయడంలో ప్రతిపక్ష సభ్యులు కృతకృత్యులయ్యారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పునరుద్ధరణను ప్రభుత్వం తన ప్రథమ కర్తవ్యంగా భావిస్తోందని శ్రీ మిశ్రా చెప్పారు. మామూలు పరిస్థితి పునరుద్ధరణ జరిగిన మీదట శాసనసభ రద్దు ముందరయినన్ కేంద్రం పరిశీలించడం జరుగుతుందన్నారు.

ఆవార పదార్థాల కొరత, ఆర్థిక ధరల ఒక్క గుజరాతులోనే లేవని, కొన్ని రాజకీయ పక్షాలు పరిస్థితిని తమకు అనుకూలంగా ఉపయోగించుకొంటున్నాయని ఆయన ఆరోపించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉద్యమంలో పాల్గొనడంతో పరిస్థితిలో కొత్త మలుపు వచ్చినదన్నారు. సంఘ వ్యతిరేక శక్తుల చర్యల మూలంగా ఆర్థిక సంబంధమయిన ఇబ్బందులు అధికమయినాయన్నారు. మంత్రి ఈ మాటలు చెప్పినంతో శాసనసభలో గందరగోళం చెలరేగింది.

ఈ సమస్యపూర్తిగా సత్యవిదూరంగా వున్నదని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ దినేన్ భట్టాచార్య మంత్రి ప్రసంగానికి అడ్డు తగిలి చెప్పారు. మార్క్సిస్టు సభ్యుడు శ్రీ జ్యోతి బొసు "విద్యార్థులను తీవ్రవాదులన్నారు. యువతీ యువకులను కాల్చి చంపేస్తున్నారు" అని బిగ్గరగా కోపంగా అరిచినప్పుడు మంత్రి ప్రసంగం సభ వారికి వినిపించలేదు. ఇంతలో కాంగ్రెస్ సభ్యులు ముఖ్యంగా డాక్టర్ ఎస్. ఎస్. కైలాస్ తన ఉచ్చైస్వరంతో తమ నిరసన ప్రకటించారు.

సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ సభ్యులను శాంతపరచడానికి ప్రయత్నించారు. "పార్లమెంటువున్నది మంత్రిగారు ప్రజలను నిందించడానికి కూడా కాదని" ఒక మార్క్సిస్టు సభ్యుడు వ్యాఖ్యానించారు.

హతమార్చబడిన వందలాది యువతీయువకులు మాటేమిటి, వారి తల్లిదండ్రుల మాటేమిటి అని శ్రీ జ్యోతిర్మయిబోసు అడిగారు.

వారుమూసుకుని కూర్చోవలసిందిగా సభాపతి మంత్రినిఆదేశించాలని శ్రీ బోసు గట్టిగా కోరారు. శ్రీ బోసును మందలించాలని డాక్టర్ కైలాస్ సూచించారు. శ్రీ బోసునరిగ్గా ప్రవర్తించాలని సభాపతి చెప్పారు. వాస్తవాన్ని వక్రంగా చిత్రించేపాక్కు మంత్రికి లేదని, వాస్తవాలకు అనుగుణంగా మంత్రి ప్రకటన వుండాలని శ్రీ పి. జి. మవలంకర్ అన్నారు.

"ఇది పార్లమెంటు. కేకలు వేసుకోవడం ద్వారా వ్యవహారాలను పరిష్కరించుకోవచ్చునని మీరుభావిస్తే." అని సభాపతి ఏదో చెప్పేలుండగా ప్రతిపక్ష సభ్యులు అడ్డుతగలడం జరిగింది.

శ్రీ బోసు మాట్లాడుతూ "ప్రజల సదుద్యోగాలను రక్షించడానికే మనం ఒక్కటున్నాము. రాజా నల్లగిరిని, అయిదుగురిని లేదా అర్గురిని చాల్చి వేయడానికి అనుమతించడం కోసం కాదు మనం ఇక్కడ ఉన్నది" అని అన్నారు.

దురదృష్టవశాత్తు కొంత ప్రాణనష్టం జరిగిందని శ్రీమిశ్రా అన్నప్పుడు ఎన్నిప్రాణాలు పోయాయి ? అంటూ శ్రీ బోసు తదితర ప్రతిపక్ష సభ్యులు హేళన చేయడం ప్రారంభించారు.

రాష్ట్ర శాసన సభను రద్దు చేసి, త్వరలో ఎన్నికలు జరుపాలని కోరుతూ శ్రీ దినేష్ భట్టాచార్య ప్రతిపాదించిన సవరణపై సభాపతిగా నిర్ణయించాలని తీర్పు చేశారు. గవర్నర్‌లో రాష్ట్రపతి పాలన విధింపునకు అనుమతి కోరే తీర్మానానికి ఈ సవరణ ప్రతిపాదించబడింది.

గుజరాత్‌లో ఆహారధాన్యాల సరఫరా పరిస్థితి

న్యూఢిల్లీ, మార్చి 11: గుజరాత్‌లో ఆహార ధాన్యాల సరఫరాలు గణనీయంగా వృద్ధి చెందినదని, ధరలు కూడా తగ్గాయని వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎస్. ఎ. అహ్మద్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

శ్రీ డి. డి. దేశాయ్ సభ్యులు అడిగిన ప్రశ్నకు శ్రీ అహ్మద్ సమాధానమిస్తూ, ధాన్యం సేకరణ క్రమంగా జరిగిపుంటే గుజరాత్‌కు మరింతగా ఆహార ధాన్యాలను సరఫరా చేయవలసిందిగా కేంద్రాన్ని కోరి వుండడం జరిగేది కాదన్నారు.

రాజ్యసభ సీట్లకు ఇద్దరు ఎం. ఎల్. ఏ. ల పోటీ

హైదరాబాద్, మార్చి 11 : రాష్ట్ర అసెంబ్లీనుంచి రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో పోటీకి ఇద్దరు ఇండిపెండెంటులు ఎం ఎల్ ఎలు రెడ్డి నామినేషనులు దాఖలు చేశారు నామినేషనుల దాఖలు చేసే గడువు నేటితో తీరింది

కాంగ్రెసు అభ్యర్థులు మీనహా మరెవ్వరూ నామినేషనులు దాఖలు చేయలేదని భావిస్తున్నారు కాని చివరలో అభ్యర్థులు కలిగించే ఈ పరిణామం సంభవించింది.

ఇండిపెండెంట్లుగా నామినేషనులు దాఖలు చేసిన వారి పేర్లు శ్రీపఠాయర్‌రహమాన్, శ్రీ డి వెంకటేశం

కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ యూనస్‌సలీంను చివరి నిముషంలో కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినందుకు నిరసన తెలియజేయడానికాను రాజ్యసభ ఎన్నికలకు పోటీ చేయడానికాను తాను నిర్ణయించు కున్నట్లు శ్రీ షఫియార్‌రహమాన్ చెప్పారు. శ్రీ సలీం యు. పి.వారని, గత లోక్‌సభ ఎన్నికలలో ఆలిఘర్ నుంచి పోటీచేసి వోడిపోయారని 1967 ఎన్నికలలో నల్గొండ లోక్‌సభ సీటుకు పోటీచేసి గెలుపొందారన్నారు. శ్రీ సలీం కేంద్రమంత్రివర్గంలో మాజీ ఉపమంత్రి కూడా.

రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ నుంచి ఆరు ఎన్నికలు కావలసి వుంది. అరుసీట్లకు కాంగ్రెసు అభ్యర్థులు పోటీపడ్డారు. వారి పేర్లు ఇవి :—శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, ఎం. అనంతరం, వి. పి. శేషరావు, రాటకొండ నరసింహారెడ్డి, శ్రీ యూనస్ సలీం, శ్రీ సలీంనామినేషన్ పత్రం నేడు దాఖలు చేశారు.

మిత్రుని గృహిణికి ప్రాణాపాయం తెచ్చిన పోలీసు ఇన్‌స్పెక్టర్

హైదరాబాద్, మార్చి 11 : పోలీసు ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న శ్రీ ఎం. వి. ఎస్. చారిని అడ్డుపెట్టి, న్యాయస్థానం కన్నుకప్పి పంపడం జరిగింది.

శ్రీ చారి మలక్‌పేట ప్రాంతంలో ఒక సన్నిహితుని యింట్లో పుంటున్నారని, ఆయన స్నేహితుడు అధికారికమైన కర్తవ్య నిర్వహణకు నగరం విడిచి వెళ్ళవలసి వచ్చినందున మార్చి 8వ తేదీన స్నేహితుని గృహిణికి,ఆయనకు మధ్య జగడం జరిగిందని పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

జగడం జరిగినప్పుడు ఆమె పంటమైన కిరోసిన్ పోసుకున్నదని చెప్పబడు తున్నది. కోపోద్రిక్తుడయిన ఆ పోలీసు ఇన్‌స్పెక్టర్ లగ్గి పుల్లవెలిగించి కిరోసిన్‌లో తడిసిన ఆమె గుడ్డలపై విసిరి వేశారు. ఆమె గుడ్డలకు నిప్పంటుకుని మంటలు రావడంతో, ఆయన మంటలు ఆర్పడానికి ప్రయత్నించబోయి చేతులు కాల్చుకున్నాడు. ఉభయులు యిప్పుడు ఆసుపత్రిలో వున్నారు. ఆ గృహిణి పరిస్థితి "బాగా లేదని" చెప్పబడు తున్నది.

రెండవ అంతస్తులో 12 మంది దగ్ధం

డల్లస్, మార్చి 11 : డల్లస్‌నగరశివార్లలోని ఒక మేడపై రెండవ అంతస్తులో అగ్నిప్రమాదం సంభవించి భర్త, గర్భిణి భార్య, 13 మంది పిల్లలలోను 10 మంది నిలువునా రాలిపోయారు. 18 సంవత్సరాల వయస్సుగల పెద్ద కుమార్తెను, ఇద్దరు చిన్న పిల్లలను కాపాడి ఆసుపత్రిలో చేర్చారు. వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని డాక్టర్లు చెబుతున్నారు.

(3 వ కాలం తరువాయి)

"జూదవ్ నినుకకు పో"అని నినాదాలుచేశారు. శ్రీ యూదవ్ కారును అడ్డుకోడానికి వారు ప్రయత్నించినప్పుడు పోలీసులు లాఠీచార్జీ జరిపారు.

శ్రీ యాదవ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. కె. విశ్వనాథన్‌ను కలుసుకొన్నారు. కాంగ్రెస్ శాసనసభ్యులతోను, పార్టీ కార్యకర్తలతోను ఆయన ఈ రోజే సమావేశం జరుపనున్నారు.

అహ్మదాబాద్‌లోను, తదితర ప్రాంతాలలో గత మూడు రోజులుగా పరిస్థితి ప్రశాంతంగా వున్నందుకు సర్వోదయనాయకుడు శ్రీ రవిశంకర్ మహారాజ హర్షం ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్ర శాసన సభను రద్దు చేయడం ద్వారా విముక్తిదరాన్ని నిర్వర్తించవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

200 మంది గుజరాత్ విద్యార్థులు ఢిల్లీలో అరెస్టు

న్యూఢిల్లీ, మార్చి 11 : గుజరాతీలో చెందిన 200 మందికి పైగా విద్యార్థులు గుజరాత్ ఉద్యమాన్ని సాగిస్తున్న నవనిర్మాణ సమితి నాయకులలో కొందరితోనూ, నేడు పార్లమెంటు భవనం సమీపంలోని విజయ చౌక్‌లో పోలీసు నిషేధాజ్ఞలను ఉల్లంఘించి సందుకులాగున అరెస్టు చేశారు.

గుజరాతీశాసన సభ రద్దును కోరుతూ పికడ్డ నిరసన ప్రదర్శన చేశారు.

గుజరాత్ శాసన సభ రద్దును దేశీయాంగ మంత్రి విరాకరిస్తూ రాజ్యసభలో ప్రకటన చేశారని తెలియడంతో నవనిర్మాణ సమితి వలంటీర్లు ఆరెస్టు కావడానికి సిద్ధమైనారు. ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురు చూస్తూ నేటి ఉదయం నుంచి ఏడు పార్లమెంటు భవనం సమీపంలోని బోట్‌క్లబ్ వద్ద ధర్నా సాగించారు కూడా.

రాష్ట్రపతి పాలన విధింపుపై రాజ్యసభలో తీవ్రమైన ఆరోపణలు

న్యూఢిల్లీ, మార్చి 11 : బొగ్గు రవాణా గురించి అడిగిన ప్రశ్నలకు నేడు రాజ్యసభలో రైల్వేశాఖ సహమంత్రి శ్రీ మహమ్మదషరీఫ్ ఖాన్ సమాధానం చెప్పుచుండగా సమ్మతిత్వంగా లోపలి కొందరు సభ్యులు రైల్వేలు "అవినీతికి, అసమర్థతకు" ఆలవాలమై పోయాయని ఆరోపించారు.

బొగ్గు కొరతవల్ల, 1973 నవంబర్ నుంచి 1974 ఫిబ్రవరి వరకు గల మధ్య కాలంలో 461 పాసింజర్ రైళ్లు రద్దు చేయబడినవని ఉపమంత్రి చెప్పారు. అదే సమయంలో అయిన యితర ప్రశ్నలకు సమాధానమిస్తూ, 1973లో బొగ్గు ఉత్పత్తి పెరిగిందని, వాగన్‌లకొద్దీ బొగ్గునంతటినీ రవాణా చేయగల స్థితిలో రైల్వేలున్నవని ఆయన తెలిపారు.

బొగ్గు అల్పార్థిక కేంద్రాల నుంచి బొగ్గు తక్కిన్గా రవాణాకావలసియుండుటకానాడు "అవినీతి"ని రైల్వేలు నిర్మూలించినదా అని శ్రీ కళ్యాణ్ రాయ్ (మిదనాపుర కమ్యూనిస్టు) ప్రశ్నించారు.

రైల్వేలకు, గనుల మంత్రిత్వశాఖకు సమన్వయం లోపించిందని శ్రీ ఖురేషి అనగా, ఆయన ఆరోపణలు గురించి ప్రత్యేకించి చర్యలు గైకొంటారా అని శ్రీ రాయ్ ప్రశ్నించారు.

శ్రీ ఎ. జి. కులకర్ణి (కాం): రైల్వేలు అవినీతికి, అసమర్థతకు ఆలవాలంగా ఉన్నాయి.

రైల్వేలు పూర్తిగా గందరగోళ స్థితిలో ఉన్నాయని శ్రీ విరేన్‌షా అన్నారు.

అవినీతికి సంబంధించి ఖచ్చితమైన ఆరోపణ వస్తే దర్యాప్తు జరిపిస్తామని శ్రీ ఖురేషి అన్నారు.

రైల్వే ఉద్యోగులలోని కొన్నివర్గాలు ఆకస్మాత్తుగా పనిమానేయడం, పని నెమ్మది సమ్మెలు సాగించడంవల్ల రవాణా విషయంలో యిబ్బందులు ఉత్పన్నమైనాయని శ్రీ ఖురేషి అనగా, అవినీతి ఆరోపణకు సంబంధించి చర్య గైకొనవలసిందిగా మంత్రిని ఆదేశించవలసిందని మితవాద కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా సభాధ్యక్షుని కోరారు.

శ్రీమతి సవితాబెన్ ప్రశ్నకు ఉపమంత్రి జవాబిస్తూ, ఆరేడు రోజులకు సరిపడేలోగ్గనుల నిల్వచేసుకోగానే రద్దయిన పాసింజర్ రైళ్లను పునరుద్ధరించడానికి రైల్వేలు ప్రయత్నించగలవని చెప్పారు.

శ్రీ బి. సి. త్యాగి ప్రశ్నకు జవాబిస్తూ, పాసింజర్ రైళ్ల వల్లనే ఎటూ నష్టమే వస్తున్నదని, అందువల్ల ఈ రైళ్ల రద్దు రైల్వేల ఆదాయాన్ని దెబ్బతీయలేదని ఉపమంత్రి తెలిపారు.

భారత్ - పోలెండ్ మైత్రీ సంబంధాలు: పోలెండ్ విదేశాంగ మంత్రి అభిభాషణ

న్యూఢిల్లీ, మార్చి 11 : పోలెండ్ విదేశాంగమంత్రి శ్రీ స్టీఫెన్ వోల్స్‌జో వెస్కీ భారత్‌లో ఆయిదు రోజులపాటు పర్యటించే నిమిత్తం నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు. భారతీయ నాయకులతో వివిధ విషయాలపై విస్తృతంగా చర్చలు జరిపే పోలెండ్ ప్రతినిధి వర్గానికి ఆయన నాయకత్వం వహిస్తున్నారు. ఈ ప్రతినిధి వర్గంలో ఆర్గురు సభ్యులు ఉన్నారు.

శ్రీ వోల్స్‌జోవెస్కీ అసియాలో పర్యటనకు రావడం ఇదే మొదటిసారి.

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఆయనకు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు.

శ్రీ వోల్స్‌జోవెస్కీ విలేకరులతో మాట్లాడుతూ, తమ దేశానికి, భారతదేశానికి సంప్రదాయసిద్ధమయిన మైత్రీ సంబంధాలకు అవినాభావ సంబంధం ఉన్నదనిఅన్నారు. అంతర్జాతీయ శాంతి సహకారాలకు భారతదేశం చేస్తున్న కృషికి మహాత్మాగాంధి, జవహర్‌లాల్‌నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధి పేర్లు సజీవ చిహ్నాలని ఆయన అభివర్ణించారు.

భారతదేశంలో తన పర్యటన భారతీయ నాయకులతో తాను జరుపబోయే చర్చలు ఉభయ దేశాల మధ్య పరస్పర సహకారం, మైత్రి మరింతగా అభివృద్ధి చెందడానికి దోహదం కల్పించగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ స్వరణ్‌సింగ్ పోలెండ్ విదేశాంగ మంత్రికి స్వాగతం చెబుతూ, పోలెండ్ భారత్‌కు మిత్రదేశమని, ఈ మైత్రి కాలపరీక్షకు నిలిచినదని, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో ఈ మైత్రీ సంబంధాలు పటిష్టమయినాయని అన్నారు.

లాలక్, పోలెండ్ సంయుక్త ఆర్థిక సంఘం కృషి మూలంగా ఈ రంగాలలో సన్నిహిత సహకారం మరింత బలపడినదన్నారు. ఉభయులలో జంగ్లాదేశ్ సంక్షోభం ఏర్పడిన కారణంలో పోలెండ్ అవగాహనతో కూడిన సహకారపూర్వకమయిన మైత్రిని అవలంబించిన విషయాన్ని తాము విస్మరించలేమని ఆయన అన్నారు.

———:o:———

జగన్నాథుని ఆలయ పునరుద్ధరణ

న్యూఢిల్లీ, మార్చి 11 : పూరీలోని జగన్నాథ ఆలయాన్ని జాతీయ ప్రాధాన్యత గల చారిత్రక చిహ్నంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని లోక్‌సభలో ప్రకటన జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు రాష్ట్రప్రభుత్వం నుంచి సేకరిస్తున్నారు. ఆలయ పునరుద్ధరణకు కేంద్రం నియమించిన నిపుణుల సంఘం సిఫార్సులు అమలు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి జరుగు తుంది.

టి.టి.కె.కి లోక్‌సభ జోహార్లు

న్యూఢిల్లీ, మార్చి 11 : కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి మృతికి లోక్‌సభ నేడు సంతాపం ప్రకటించింది.

సభాపతి, ప్రధాని, పార్టీల నాయకులు ఆయన విజ్ఞానాన్ని, ఉజ్జ్వల మేధాసంపత్తికి జాతీయ ప్రగతికి ఆయన చేసిన దోహదాన్ని ప్రస్తావిస్తూ జోహార్లర్పించారు.

సభాపతి శ్రీ ధిల్లాన్ మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్ణయ సభలో రాజ్యాంగం ముసాయిదా తయారీ సంఘం సభ్యుడుగా శ్రీ కృష్ణమాచారి చేసినసేవ అద్వితీయమైనదనీ, ఆయన సభలోకు ఎల్లప్పుడూ సముచిత గౌరవం అభించిందనీ పేర్కొన్నారు. భారత దేశం విజ్ఞానవంతుని, గొప్పరాజనీతిజ్ఞుని కోల్పోయిందని ఆయన చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ, శ్రీ కృష్ణమాచారి మృతివార్త విని తాము విచారసాగరంలో మునిగి పోయామని అన్నారు. వివిధ విషయాల్లో ఆయనకు గల విస్తృతమైన పరిజ్ఞానం, పరిపాలనా సంబంధమైన చైతన్యం, ఆయన చేసే గొప్ప పరిశ్రమ, చర్చల్లో ఆయన చూపే ఉజ్జ్వల మేధాసంపత్తి, ప్రగతి, సాంఘిక న్యాయం పట్ల ఆయనకు గల అకుంఠితదీక్ష సభలో ఆయనకు ఎంతో గౌరవపాత్రుణ్ణి చేశాయని ఆమె తెలిపారు.

మన ఆర్థిక వ్యవస్థను అధునికం చేయడానికి, భారీ పరిశ్రమలను ముఖ్యంగా యంత్రాల తయారీ పరిశ్రమలను స్థాపించడానికి ఆయన చేసిన దోహదం అనితరసాధ్యమైనదని ఆమె చెప్పారు.

ప్రభుత్వంలో వివిధ హోదాల్లో ఆయన చేసినసేవలను గురించి,తమమంత్రివర్గంలో కూడా శ్రీమతి గాంధి ప్రస్తావించారు.

శ్రీయుతులుసమర్‌ముఖర్జీ (మార్క్సిస్టు) ఎరాసెనియస్ (డి. ఎం.కె) ప్రభృతులుకూడా శ్రీ కృష్ణమాచారికి జోహార్లర్పించారు.

ఆ తర్వాత కీర్తిశేషుని స్మృతిచిహ్న గౌరవ సూచకంగా సభ్యులు కొద్దిసేపు మౌనంగా లేచి నిలబడ్డారు.

అచ్యుతమీనన్ మెజారిటీ రుజువు

త్రివేంద్రం, మార్చి 11 : కేరళ పాలక పక్షంలోని ముస్లింలీగ్‌కు చెందిన అసమ్మతి వర్గీయులు నేడు శాసన సభ కుపోజరు కాకపోయినప్పటికీ శాసనసభలో నేడు పోలీసు శాఖ అదనపు పద్దుపై మార్క్సిస్టు ప్రతిపక్షం కోరికపై జరిగిన వోటింగ్‌లో అచ్యుతమీనన్ ప్రభుత్వానికి 10 వోట్ల మెజారిటీ లభించింది.

36 నెలలలో అయిదు ఎరువుల ఫ్యాక్టరీలు

న్యూఢిల్లీ, మార్చి 11:పబ్లిక్ రంగంలో అయిదు ఎరువుల కర్మాగారాల స్థాపనకు నిర్ణీత వ్యవధులు నిర్ణయం జరుగుతున్నట్టు రాజ్యసభలో ప్రకటించారు. 36 నెలలలో వీని నిర్మాణాన్ని లక్ష్యిస్తున్నారు.

గత మూడేళ్లుగా మూడు ప్రయివేటు రంగం ఎరువుల ఫ్యాక్టరీలకు యిచ్చిన లైసెన్సులు అమలులో ఫలించలేదని రాజ్యసభలో ప్రకటన జరిగింది.

ఒక పార్టీ ఉద్దేశించిన చోట ఫ్యాక్టరీ నిర్మాణంలో, దాని పరిసరాలలో రాగల వాతావరణ అపరిశుభ్రతకు సంబంధించిన కారణంవల్ల ఆ రాష్ట్రప్రభుత్వము అనుమతి పొందలేక,ఆ లైసెన్సును తిరిగి యిచ్చివేయడం జరిగింది. మరొక పార్టీ కంపనీ రద్దు అయింది. లైసెన్సు మరిదాన్ని ఇచ్చివేశారు. మరొక పార్టీ ప్రస్తుతానికి తాము ఫ్యాక్టరీ నిర్మాణాన్ని తలపెట్టడం లేదని తెలియజేసినట్లు కూడా మంత్రి వివరించారు

———:o:———

వ్యక్తి మృతి

కొత్తగూడెం, మార్చి 11 నిన్నరాత్రి హనుమకొండనుంచి వస్తున్న ఒక ఆర్ టి సి. బస్సు యిక్కడకు 50 కిలో మీటర్ల దూరానగల రెడ్డిగూడెం వద్ద ఒక పాదచారి పై నుంచి పోగా ఆ వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. బస్సు డ్రైవర్ లింగయ్య పరారీలో వున్నాడు. బస్ ఇన్‌స్పెక్టర్ రామస్వామి దర్యాప్తు జరుపుతున్నారు.

పౌద్దు తిరుగుడు పువ్వు గింజల నూనెవిక్రయం: రష్యా సంసిద్ధత

న్యూఢిల్లీ, మార్చి 11 : వర్తమాన సంవత్సరంలో పదివేల టన్నుల పొద్దుతిరుగుడు పువ్వు గింజల నూనె సరఫరా చేయడానికి సోవియట్ యూనియన్ సంసిద్ధత తెలిపిందని వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ బి. సి. మవ్యూ నేడు లోకసభలో తెలిపారు.

వాణిజ్య ప్రాతిపదికపై ఈ సరఫరా జరుగుతుందని, ధరను గురించి సోవియట్ యూనియన్‌లోని సరఫరాదార్లతో సంప్రదింపులు జరపవలసివుంటుందని ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు. శాక నూనెలకు సంప్రదింపులతో ప్రభుత్వ వాణిజ్యసంస్థ సంప్రదింపులు జరుపుతున్నదని ఆయన శ్రీ సమర్‌గుహ ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

వనస్పతి పంపిణీ : ప్రభుత్వం అశక్తత

వనస్పతిని బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించడంపై ప్రభుత్వం చర్యలు గైకొనాలని నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు కోరగా వనస్పతి పంపిణీ విషయంలో ఆశక్తత వ్యక్తం చేసింది.

అంతకుముందు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ మవ్యూ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ వనస్పతి ఉత్పత్తికి క్రమక్రమం శ్రీకారం జరిగిన ఉత్పత్తి శక్తి, నెలకొల్పబడిన శక్తి దశం అవసరాలకు సరిపోయే స్థాయిలో వున్నదనీ దానిని పెంచే సంకల్పంలేదని తెలిపారు.

ప్రభుత్వ వైఖరిపై జూనియర్ డాక్టర్ల నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11 20 రోజులుగా జరుగుతున్న సమ్మెను అంతమొందించేందుకు ప్రభుత్వముతో జరుగుతున్న సంభాషణలను సమీక్షించడానికి ఇంటర్నర్ల జూనియర్ డాక్టర్ల సర్వసభ్య సమావేశం నేడిక్కడ ఎ. ఎం. ఎ. హాలులో జరిగినది.

ప్రభుత్వ బృందంతో జరుగుతున్న చర్చలను కార్యనిర్వాహకవర్గము వివరించింది.

ప్రభుత్వం తన మనసులో ఏమున్నదో చెప్పకుండా, సంభాషణలు సాగించడం పట్ల జూనియర్ డాక్టర్లు నిరసన వ్యక్తం చేశారని, జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్ల అత్యవసర సమస్యలను పరిష్కరించే విషయంలో జాప్యం జరిగే ఎత్తుగడలు అనుసరిస్తున్నందుకు ప్రభుత్వాన్ని నిరసిస్తూ సర్వసభ్య సమావేశం ఒక తీర్మానం చేసింది. ప్రజలు పడుతున్న బాధలను అలక్ష్యం చేస్తున్నందుకు కూడా తీర్మానంలో నిరసన తెలుపబడింది.

ఎలాంటి ఆలస్యం లేకుండా జూనియర్ డాక్టర్ల కోర్కెలను అంగీకరించాలని లేకపోతే అందోళనను తీవ్రతరము చేయవలసి వస్తుందని తీర్మానం స్పష్టం చేసింది.

———:o:———

న్యూఢిల్లీ, మార్చి 11 : పాలన్—మంగళూరు రైలుమార్గము 1976 డిసెంబరు నాటికి పూర్తి కాగలదని భావిస్తున్నారు.

కుమార్తెను చంపి తండ్రి ఆత్మహత్య

కడప, మార్చి 11 : కమలాపురం తాలూకా ఎర్రగుడిపాడు గ్రామంలో సత్యం అనే వ్యక్తి మొన్న నాల్గవ తేదీ అర్ధరాత్రివేళ తన నూరేండ్ల కుమార్తె మరియమ్మను కత్తితో పొడిచిచంపి,తానుకూడా కుత్తుకనుకోసుకొనడం ద్వారా ఆత్మహత్య చేసుకొన్నట్లు నేడిక్కడకు సమాచారం అందింది.

సత్యం తన భార్య అల్లమ్మను, కొడుకు దీనయను కూడా పొడిచినట్లు చెప్పబడుతోంది. అల్లమ్మను,దీనయను కమలాపురంపోలీసులు కనుగొనగలిగారు. వారు ఆస్పత్రిలో కోలుకుంటున్నారు.

గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక ఎక్సైజు విధానం

న్యూఢిల్లీ, మార్చి 11 : రాష్ట్రప్రభుత్వంతో సంప్రదించి గిరిజన ప్రాంతాలకు ప్రత్యేకంగా ఒక ఎక్సైజు విధానాన్ని రూపొందించి అమలు జరపాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

కేంద్ర విద్యా, సంఘ సంక్షేమశాఖ మంత్రి భవాని లోకసభలో ఈ మేరకు తెలుపుతూ, గ్రామీణ ఎక్సైజు విధానం కింద నిషేధాలను కొంత సడలించి ఉన్నట్లు తెలిపారు.

బాంబులు విసిరినా భయపడక దొంగల్ని పట్టుకున్న నంబూరు గ్రామస్థుల సాహసం

గుంటూరు, మ

గంటల పంచాంగం

శ్రీప్రమాదినామసం. ఫాల్గుణ. బ. చవితి: 1974వ సం. మార్చి 12 మంగళవారం మంగళ: బ. చవితి: ఉ. 8.44, స్వాతి: సా. 4.42, వర్జ్యం: రా. 10.33 మొదలు 12.13 వరకు.

1974 వ సం. మార్చి 13 బుధవారం. బుధ: బ. పంచమి : ఉ. 8.54, విశాఖ : సా. 5.46, వర్జ్యం: రా. 10.04 మొదలు 11.47 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్రమాదినామ సం. ఫాల్గుణ బ. చవితి:
మంగళవారం

గుజరాత్ శాసనసభ

—:o:—

గుజరాత్ శాసన సభ్యుల రాజీనామాల సంఖ్య కమంగా పెరుగుతోంది. ఈ ధోరణి ఇదే విధంగా కొనసాగితే కొంతకాలం తరువాత శాసనసభని ప్రత్యేకంగా రద్దు చేసే అవకాశమే ఉండక పోవచ్చు. ఆహార పదార్థాల కొరతలవలన చెలరేగిన అలజడుల ఫలితంగా గుజరాత్ కాంగ్రెసు మంత్రివర్గం పడిపోయిందని ఊహించవలసి వస్తోంది. సాధారణంగా అయితే కొత్త మంత్రి వర్గం నిర్మాణానికి కావలసిన సన్నాహాలు జరిగి ఉండేవి. పరిస్థితులు బాగా విషమించటంచేత కేంద్రప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నవారు రాష్ట్రపతిపాలనని పొడిగించటానికి నిశ్చయించుకున్నారనిపిస్తుంది. కొంతకాలంకింద ఆంధ్రప్రాంతంలో పెద్ద సంచలనం ఏర్పడినప్పుడు ఎందరో శాసనసభ్యులు తీవ్రంగా కనిపించే వైఖరులని ప్రదర్శించారు; చివరికి వారు కొత్త పరిస్థితులకి బాగా సర్దుకుపోయినట్లు తోస్తుంది. గుజరాత్ శాసనసభ్యులలో చాలా మంది మాత్రం ధైర్యం చేసి తమ సభ్యత్వాన్ని వదులుకున్నారు. హింసామార్గాన్ని అనుసరించటం వలన మంచి జరుగదు. శాంతి, సహనాలకి పేరు పొందిన గుజరాతీ ప్రజలుకి త్వరలోనే తెరిసి కలుగుతుందని వారి మంచిని కోరే వారందరూ ఆశిస్తున్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం మీద కూడా ప్రత్యేకమయిన బాధ్యత ఉంది; గుజరాత్‌లో అంత తీవ్రమయిన అలజడి చెలరేగటానికి కారణాలు ఏమిటో తెలుసుకుని ప్రజలని శాంతింప చెయ్యటానికి తగిన చర్యలు తీసుకొనటం ఎంతయినా అవసరం. శాసనసభని రద్దుచేసి ఎన్నికలు జరుపవలసి ఉంటే తప్పకుండా చెయ్యవలసిందే. ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో వేరు వేరు కారణాలని బట్టి ఎన్నికలు జరిపారు. ఇందరు శాసనసభ్యులు రాజీనామా చేసిన తరువాత గుజరాత్‌లో కూడా కొత్త ఎన్నికలు జరుపటం గురించి ఆలోచించి చూడటంలో తప్పు లేదు. శ్రీ మొరార్జీదేశాయ్ తాము నిరశన దీక్ష చెయ్యటం లేదన్నారు. రానున్న రెండు మూడు రోజులలో తాము చెయ్యపోతున్నది ఏమిటో తెలుపగలమని అన్నారు. శ్రీ మొరార్జీ అహింసా మార్గాన్నే అనుసరిస్తారని ఆశించాలి.

విద్యా సంస్థలకు ప్రభుత్వ సహాయం: మంత్రి కృష్ణారావు హామీ

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, మార్చి 11 : ఏ విద్యాలయం విద్యార్థుల్లో శ్రద్ధ కలిగి విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉపాధ్యాయులు శ్రద్ధగావిద్యగరుపుతూ ఉంటారో ఆ విద్యాలయమునకు భవన నిర్మాణములకు, ఉపాధ్యాయుల వేతనములకు విద్యార్థి సౌకర్యములకు పూర్తి సహాయం చేస్తామని, విద్యా శాఖా మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నిన్న ఇక్కడ వాగ్దానం చేశారు.

ప్రభుత్వ స్త్రీల కళాశాల స్నాతకోత్సవ వార్షికోత్సవంలో పాల్గొంటూ, విద్యా శాఖామంత్రి విద్యార్థులలో, విద్యార్థినులలో క్రమశిక్షణ, నీతి, నిజాయితీ విద్యుక్త ధర్మ నిర్వహణ అలవర్చాలని, ప్రశాంత వాతావరణం కల్పించాలి, అధ్యాపకులుతరదండ్రులు బాధ్యత ఎంతైనా వహించాలని విజ్ఞప్తి చేశారు

ఏ రాష్ట్రమైనా పురోగమించాలంటే ప్రశాంత వాతావరణం కావాలని ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే పారిశ్రామికవేత్తలు తమ పరిశ్రమల ను నెలకొల్పటానికి ముందుకు వస్తారని అప్పుడు పారిశ్రామిక అభివృద్ధికి ఎక్కువ జరగగలదని అన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె. హేమలత, పట్టభద్రులకు డిగ్రీలను బహూకరించారు. తదుపరి వార్షిక నివేదిక సమర్పించారు. కళాశాల విద్యార్థిని యూనియన్ అధ్యక్షులు కుమారి డి. విజయభారతి వందన సమర్పణ చేశారు.

అంతకుముందు మంత్రి శ్రీ మండలి కృష్ణారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు దేపిన ప్రజర్వన ప్రారంభిస్తూ విద్యా విషయంగా 75 కోట్ల రూపాయల ఖర్చు చేస్తున్నామని, నేటి భరితములు భవిష్యత్తులో కనపడాలంటే ఉపాధ్యాయులు ఎక్కువ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి సహకారం తమ 15, 16, 17 తేదీలలో జరుపబోవు సెమినార్‌లో కృష్ణుముగా పరిశీలిస్తామని వాగ్దానం చేశారు.

శ్రీ ఆర్. రామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ జి. పి. పద్మనాభయ్య విజ్ఞప్తి పత్రం సమర్పించారు. తదుపరి హిందూ కళాశాలలో ఎయిడెడ్ కళాశాల అధ్యాపకుల సంఘం వారి సహకారంతో మాట్లాడుతూ మంత్రి కృష్ణారావు ప్రభుత్వం కళాశాలకు, ఎయిడెడ్ కళాశాలకు వేరు వేరు పద్ధతులలోను పెన్షన్ లతర విషయములలోను లేదా లేకుండా చూస్తామని వాగ్దానం చేశారు. శ్రీ మన్నవ గిరిధరరావు విజ్ఞప్తి పత్రము సమర్పించారు. శ్రీ ఎం. గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

కేంద్రం డి. ఏ. కోసం తెలంగాణా ఎన్. జి. వో. సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11: రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు, కేంద్ర ప్రభుత్వోద్యోగులలో సమానంగా నగర భత్యాన్ని, కరువు భత్యాన్ని మంజూరు చేయాలని తెలంగాణా ఎన్. జి. ఒ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ మజీద్ సిద్దిక్కీ నిన్న విజ్ఞప్తి చేశారు.

శ్రీ సిద్దిక్కీ ఒక ప్రకటన చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ కరువుభత్యం రేట్లను, నగర భత్యం రేట్లను తక్షణమే ప్రకటించవలసిన అవసరం ఉన్నదన్నారు. ఈ సంక్షుభిత సమయంలో పాలనా వ్యవస్థకు దెబ్బ తగులగల ఆందోళనలకు లేదా మరో కార్యక్రమానికి దిగడానికి ఉద్యోగులు మనసులు మారకముందే ప్రభుత్వం పై చర్యను తీసుకోవాలని అయన చెప్పారు. ఉద్యోగులందరు దృఢ నిశ్చయంతో ఒకే త్రాటి పై నడపాలని, మార్చి నెలాఖరులోగా తమ కోర్కెలను ప్రభుత్వం ఆమోదించకపోయినట్లయితే పరిస్థితి గురించి తీవ్రంగా ఆలోచించాలని అయిన విజ్ఞప్తి చేశారు.

—:o:—

రైల్వేగార్డుల నిబంధనల మేరకు పని ఉద్యమం

న్యూఢిల్లీ, మార్చి 11 : దేశమంతటగల రైల్వేగార్డులు నిన్న తమ నిబంధనల మేరకు పని ఉద్యమం ప్రారంభించారని, దీని వల్ల పెక్కు ప్యాసింజర్, గూడ్సు రైళ్ళ రాకపోకలకు ఆలస్యం అవుతోందని అఖిల భారతగార్డుల మండలి ప్రధానకార్యదర్శి శ్రీ పి. ఎస్. ఉపాధ్యాయ్ చెప్పారు.

గార్డుల ఆందోళన కారణంగా ఘజియాబాద్, తుగ్లక్‌బాద్ స్టేషన్ల నుంచి 50 గూడ్స్‌రైళ్ళు సకాలంలో బయలుదేరలేక లేకపోయినవని అయన అన్నారు.

17000 మంది సభ్యత్వంకల అఖిల భారత గార్డ్‌సకొన్సిల్ వేతనాల సవరణను కోరుతున్నది.

అదిలాబాద్, మార్చి 11: నిర్మల్‌లో ఈ నెల 2 నుంచి 13 రోజులు 186 మంది స్వయంఉపాధికల్పన శిక్షణ పొందారు. శ్రీ పి. వి. రాజగల్పం, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టరు వారికి సర్టిఫికేట్లు ఎందారు.

రైల్వే మంత్రిత్వశాఖకు సిబ్బంది శ్రీముఖం

విజయవాడ, మార్చి 11: ఏప్రిల్ 10 వ తేదీలోగా తమ కోర్కెలను సంతృప్తికరంగా పరిష్కరించడంలో రైల్వే మంత్రిత్వశాఖ విఫలమయినట్లయితే 10 తేదీకి ఆర్నాత ఏ లోటుపాటులూ లేకుండా గల రైల్వే ఉద్యోగులు "నిరవధిక సమ్మె" ప్రారంభించగలరని దక్షిణమధ్య రైల్వే కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఏ. కె. చైతన్య నేడిక్కడ ప్రకటించారు.

ఫిబ్రవరి 27 వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన జాతీయ రైల్వే ఉద్యోగుల సమాఖ్యసమావేశంలో పాల్గొని ఇక్కడకు తిరిగి వచ్చిన శ్రీ చైతన్య విలేకరులతో మాట్లాడుతూ హెచ్. ఎం. ఎస్., ఎ. ఐ. టి. యు. సి., సి. ఐ. టి. యు. సి. ఎం. ఎస్. లకు అనుబంధమయిన అన్ని జోనల్ సంఘాలు ఢిల్లీ సమావేశంలో పాల్గొన్నాయని, సమ్మె తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాయని చెప్పారు.

ఏప్రిల్ రెండవ తేదీనుంచి రైల్వే ఉద్యోగులు కోర్కెల వారాన్ని పాటించగలరని పూర్తి గింపులు, సదర్శనలు, సభలు జరిపి తమ కోర్కెల గురించి ప్రజలకు వివరిస్తారని అయన చెప్పారు. పూర్తి కార్మిక సంఘ హక్కులతో రైల్వే సిబ్బందిని పారిశ్రామిక కార్మికులుగా పరిగణించాలని, రోజుకు ఎనిమిది గంటల పని పుండాలని, కరువుభత్యాన్ని జీవన వ్యయ సూచితో కలుపాలని, బోనస్‌ను మంజూరు చేయాలని రైల్వే ఉద్యోగులు కోరుతున్నారు.

తమ సంఘం చేబట్టిన మూడుసమస్యల విషయంలో తాము విజయం సాధించామని అయిన అన్నారు. నడికుడి—శ్రీనివాసనగర్ రైలు మార్గం, నిర్మాణం, బ్రాడ్‌గేజి వ్యాగన్ల మరమత్తు కర్మాగారం విజయవాడ వద్ద నెలకొల్పడం, గుంటూరు— మాచెర్ల మార్గాన్ని బ్రాడ్‌గేజిగా మార్చాడం ఈ మూడు సమస్యలని అయిన వివరించారు.

నడికుడి—శ్రీనివాసనగర్ రైలు మార్గం నిర్మాణానికి 1974—75 లో రైల్వే శాఖ 15 లక్షల రూపాయలను కేటాయించనదని గుంటూరు — మాచెర్ల మార్గం బ్రాడ్‌గేజ చేయడానికి 23 లక్షల రూపాయలు వ్యాగన్ల మరమత్తు కర్మాగారానికి 120 లక్షల రూపాయలు కేటాయించినదని అయిన తెలిపారు. విజయవాడ— గూడూరు రైలు మార్గం విద్యుదీకరణకు అయిదు కోట్ల రూపాయలకేటాయింపుపూర్వ దాయకమన్నారు. భద్రాచలంనుంచి కొవ్వూరుకు కొత్త రైలు మార్గం నిర్మాణానికి గుంటూరు గుంతకల్ బ్రాడ్‌గేజి మార్గం ఏర్పాటుకు సత్వర చర్యలు గైకొనాలని అయిన కోరారు.

కార్మికులచే రైల్వే వే ఇన్‌స్పెక్టర్ ఘెరావో

150 మంది రోజువారీ కార్మికులు నేడు దక్షిణమధ్య రైల్వే వే ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. సత్యనారాయణను గంట సేపు ఘెరావో చేశారు.

గత నాలుగేండ్లనుంచి తాము పని చేస్తున్నామని, అయితే పెనాలి, విజయవాడ విభాగంలో వే ఇన్‌స్పెక్టర్ కొత్త వారిని పనిలోకి తీసుకుంటున్నారని, పనిలోకి తీసుకోబడేహక్కు తమకే వున్నదని, పని కోసం ఈ విభాగంలో ఎక్కడికయినా పెళ్ళడానికి తాము సిద్ధమేనని కార్మికులు ప్రతినిధి ఒకరు పత్రికల వారికి చెప్పారు. దక్షిణమధ్య రైల్వే కార్మిక సంఘం ఈ సమస్యను చేబట్టింది.

కచ్చతీవ్ శ్రీలంకకు అప్పగింత: త్యాగి ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 11 : కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకకు అప్పగించాలని బారర్ నిబ్బలుంచుకున్నదని, ఢిల్లీకి చెందిన ఒక దినపత్రికలో వచ్చిన వార్తపై ప్రభుత్వం "ఫలితమైన స్పష్టీకరణ" యివ్వాలని జనతపక్షం సభ్యుడు శ్రీ ఎ. పి. త్యాగి నేడు రాజ్యసభలో కోరారు.

కేంద్ర ప్రభుత్వం విషయమై తమిళనాడు ప్రభుత్వానికి ఒక "రహస్య లేఖ" వ్రాసిందని, తమిళనాడు ప్రభుత్వం "కేంద్రమైన అభ్యంతరం" తెలిపిందని అయిన ఆరోపించారు. శ్రీ లంక ప్రభుత్వంతో దీని విషయంలో కొంత దర్యాప్తు జరిపి అక్కడ సమురు లభిస్తుందని కనుగొన్నారని కూడా అయిన ఆరోపించారు.

ప్రభుత్వం ఈ దీని విషయంలో తమ ప్రయోజనాలకు వ్యతిరేకమైన నిర్ణయం గైకొనరాదని శ్రీ త్యాగి అన్నారు.

—:o:—

ట్రిపోలిలో అరబ్ మంత్రుల సమావేశం

ట్రిపోలి, మార్చి 11: అరబ్ దేశాల సమురు అభివృద్ధి శాఖల మంత్రులు ఈ నెల 13 వ తేదీన ఇక్కడ సమావేశమవుతున్నారని లిబియా వార్తా సంస్థ 'అర్నా' తెలియజేసింది.

చమురు ఉత్పత్తి తగ్గింపుపై చేసిన తీర్మానాలు గురించి, అమెరికా, హాలెండ్‌లకు చమురు ఎగుమతుల నిషేధం సమస్య గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

హైదరాబాద్ రోటరీ క్లబ్

హైదరాబాద్, మార్చి 11 : హైదరాబాద్ రోటరీ క్లబ్ అధ్యక్షులుగా శ్రీ కేదార్ లాల్‌అధియా ఉపాధ్యక్షుడుగా శ్రీ మానిక్ ఆర్కే, కార్యదర్శిగా శ్రీ ఎల్. ఎస్. అగర్వాల్, సహాయ కార్యదర్శి శ్రీ బనార్సీలాల్‌గుప్త, కోశాధికారిగా శ్రీ ఎం. జి. కపాడియా, డైరెక్టర్లుగా శ్రీయుతులు డాక్టర్ ఎం. ఎస్. దేశపాండే, జమ్మాదాస్, కె. అహమ్, ఇ. జె. తరాపోర్, టి. కె. థామస్, ఆర్. వి. నరసింహారావు, పి. ఎస్. రెడ్డి, కె. ఆర్. విష్ణు, ఎం. వి. సుబ్బారావు ఎన్నికైనారు.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 11 : జి.డి.ఆర్. ట్రాక్టర్లను గురించి కొన్ని ఫిర్యాదులు వచ్చినందున కొన్ని రకాల ట్రాక్టర్ల దిగుమతి నిలుపుదల చేసినట్టు లోక్‌సభలో వ్యవసాయ మంత్రి ప్రకటించారు.

రూ 150 కోట్ల డిపాజిట్ల సేకరణ : ఆంధ్రబ్యాంకి నిర్ణయం

విజయవాడ, మార్చి 11: కృష్ణాప్రాంతంలోని ఆంధ్ర బ్యాంకి ఏజెంట్ల వార్షిక సమావేశానికి బ్యాంకి అధ్యక్షుడు శ్రీ కె. కె. నారాయణన్ నిన్న ఇక్కడ హోటల్ నటరాజలో ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ప్రాంతంలో బ్యాంకి డిపాజిట్ల సేకరణ పెంచటానికి శ్రీ నారాయణన్ పూర్తి సహకారం అందిస్తామని ఆంధ్రబ్యాంకి డిపాజిట్ల కృష్ణా ప్రాంతంలో 21.6 శాతం పెరిగాయి. పశ్చిమగోదావరి సంవత్సరంలో మరింతగా డిపాజిట్లను సమీకరించవలసిన అవసరాన్ని గురించి ఆయన నొక్కి చెప్పారు.

1974 లో 150 కోట్ల రూపాయల మేరకు డిపాజిట్లను సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని, బ్యాంకి సిబ్బంది యావదన్మంది కూడా ఈ లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆయిన విజ్ఞప్తి చేశారు.

సీనియర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. వి. నరసింహారావు కూడా సభకు హాజరయినారు.

ఆంధ్రబ్యాంకి రీజినల్ మేనేజర్ శ్రీ డి. ఎస్. మూర్తి మాట్లాడుతూ 150 కోట్ల రూపాయల డిపాజిట్ల సేకరణ లక్ష్య సాధనకు ఈ ప్రాంతంలోని ఏజెంట్లు శాయశక్తులా కృషి చేయగలరని పేర్కొన్నారు. కృష్ణా ప్రాంతంలోని ఆంధ్ర బ్యాంకి శాఖలనుంచి 30 మంది ఏజెంటులు ఈ సభకు హాజరయినారు.

విద్యుదుత్పత్తి పెంపుదలకు తీవ్ర కృషి : రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 11 : అయిదవ ప్రణాళికలో 165.5 లక్షల కిలోవాట్ల మేరకు అదనంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జేయాలనే లక్ష్యం సాధించబడుతున్నదీ లేనిదీ తెలుసుకోడానికి ఎప్పటికప్పుడు అంచనాలు వేసేందుకు తమ మంత్రిత్వశాఖ ప్రయత్నిస్తున్నదని నేడు రాజ్యసభలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ తెలియజేశారు.

విద్యుదుత్పత్తిలో ఈ లక్ష్యాన్ని అయినా సాధించకపోతే ఉత్పత్తిని మరింత పెంచాలన్న ప్రతిపాదనను తాను అంగీకరించబోనని మంత్రి పేర్కొన్నారు.

శ్రీ కృష్ణకాంత్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ అయిదవ ప్రణాళికలో 165.5 లక్షల కిలోవాట్ల అదనపు విద్యుచ్ఛక్తి అయినా ఎంతో కృషి చేస్తే తప్ప ఉత్పత్తి చేయడం సాధ్యపడదని అన్నారు.

—:o:—

మచిలీపట్నం వరకు విజయవాడ ఆటోరిక్షాల ప్రయాణానికి అనుమతి

విజయవాడ, మార్చి 11: విజయవాడ పట్టణంలోని ఆటోరిక్షాలు గుంటూరుజిల్లా మంగళగిరివరకు వెళ్ళడానికి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీ పి. శీతాపతి అనుమతించారు. ఇది వెంటనే అమలులోకి వస్తుంది.

రాజ్యసభ ఎన్నికలు : ఒరిస్సాలో ఒక స్థానానికి కాంగ్రెస్ పోటీ

భువనేశ్వర్, మార్చి 11 : ఒరిస్సా నుంచి రాజ్యసభకు మూడు స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరుగుతాయి. ఇందులో ఒక స్థానానికి కాంగ్రెసుపార్టీ తన అభ్యర్థిని నిలబెడుతుంది. రెండవ స్థానానికి సి. పి. ఐ. అభ్యర్థికి మద్దతు యిస్తుంది.

ఢిల్లీ నుంచి నిన్న ఇక్కడకు తిరిగి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి నందినీశతపథి ఈ విషయాన్ని సూచనప్రాయంగా తెలియజేశారు. కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ బైరవచంద్ర సమంతా పేరును తాను సూచించానని ఆమె అన్నారు. సి. పి. ఐ. కనుక అభ్యర్థిని నిలబెట్టకపోయినట్లయితే, రెండవ స్థానానికి పశ్చిమ జిల్లాల నుంచి కాంగ్రెసు అభ్యర్థిని నిలబెట్టగలమని ఆమె చెప్పారు.

—:o:—

హరిజనులకు రక్షణ: మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి ప్రకటన

కడప, మార్చి 11: హరిజనులు— వెనుకబడిన వర్గాలను హింసించిన సంఘటనలపై తీవ్రమయిన చర్య తీసుకొనవలసినదిగా జిల్లా అధికారులకు ప్రభుత్వము గట్టి ఆదేశాలు యిచ్చిందని సమాజ సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి చెప్పిన సారాంశం యిక్కడ చెప్పారు.

హరిజనులకు తగు రక్షణ కల్పించవలసినదిగా ఆదేశాలు జారీ చేసినట్లు కూడా ఆమె చెప్పారు.

విద్యావంతులు నిరుద్యోగులయిన మహిళలకు తోడ్పడడానికి కొన్ని జిల్లాలలో చిన్న రకం పరిశ్రమలు స్థాపించే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి చెప్పారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ నిర్వహించే సాంఘిక సేవా సంస్థలను మరింత పటిష్టం చేయడం జరుగుతుందని కూడా ఆమె తెలిపారు.

భాండ్యా, మార్చి 11: నాగ పూర్‌లోని న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీలో గత 11 నెలలలోను 44,110 టన్నుల ఉత్పత్తి జరిగింది. ఇంతగా ఇది వరకు జరగలేదు.

అగ్నిప్రమాదంలో 5 గురి మృతి

మద్రాసు, మార్చి 11 : ఉత్తరఆర్కాటు జిల్లా గుడియాత్తంలో నిన్న సాయంత్రం సంభవించిన అగ్నిప్రమాదంలో ఆయిదుగురు సజీవంగా దహనమైనారని యిక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి వర్తమానం చేరింది. మరి 19 మంది గాయపడినారు. వీరిలో ఇద్దరికి తీవ్రంగా గాయాలయినాయి. సాయంత్రం మూడు గంటలకు ప్రారంభమైన అగ్నిప్రమాదంలో 500 గుడిసెలు భస్మమైనాయి.

అగ్నిప్రమాదకరభంగారు మూడు గంటల కృషితోనే మంటలు ఆర్పగలిగారు. జిల్లా కలెక్టరు, పోలీసులు సూపరింటెండెంటు పాటా హాజరైనారు. అక్కడకు వెళ్ళారు.

బల్గేరియా పర్యటనకు శ్రీమతి గాంధి సమ్మతి

న్యూఢిల్లీ, మార్చి 11 : పరస్పరం ఆమోదకరమయిన తేదీలో బల్గేరియా సందర్శించవలసినదిగా బల్గేరియా ప్రధాని తనకు అందజేసిన ఆహ్వానాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అంగీకరించారు.

బల్గేరియా ప్రధాని టోడొరోవ్ భారత్ పర్యటన ముగింపు సందర్భంగా నెలవడిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం తెలుపబడింది.

మిజోరాం లెఫ్టినెంట్ గవర్నరుకు బుల్లెట్ గాయాలు

ఐజాల్, మార్చి 11: నిన్న ఉదయం ఇక్కడకు 26 కిలోమీటర్ల దూరంలో సిల్చార్—ఐజాల్ రోడ్డులో మిజోరాం లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ ఎస్. సి. ముఖర్జీ కారుపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపగా శ్రీ ముఖర్జీ, ఆయన అంగరక్షకుడు గాయపడ్డారు.

